
# ఎల్బీ నగర్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతా..

• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి • మన్సూరాబాద్ డివిజన్‌లో రూ. 12.36 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మన్సూరాబాద్, అక్టోబర్ 5: కోట్లాది రూపాయలతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సరస్వతినగర్, మధురానగర్, బాలాజీనగర్, గణేశ్‌నగర్, శైలజాపురి, ప్రగతినగర్, లెక్చరర్స్‌కాలనీ, లక్ష్మీభవానీనగర్, కేవీఎన్‌రెడ్డి నగర్, బాలాజీనగర్, సిరినగర్, శివంహిల్స్, శివగంగాకాలనీ, శ్రీకృష్ణహిల్స్, ఆకాశ్‌నగర్, విష్ణునగర్, గ్రీన్‌సిటీ, సీఎస్‌ఆర్‌కాలనీ, రజక సంఘం దోబీఘాట్, కొలను శివారెడ్డి, ఆర్టీసీ, ఆర్టీసీ సూపర్‌వైజర్‌కాలనీల్లో రూ. 12.36 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గురువారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో ఎంత మేర అభివృద్ధి పనులు చేపట్టామో సమాచార హక్కు చట్టం ద్వారా ఎవరైనా తెలుసుకోవచ్చునని తెలిపారు. అసంపూర్తి పనులను సత్వరమే పూర్తి చేసి నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతానన్నారు. శివారు కాలనీల్లో విద్యుత్ సమస్యలున్నాయని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు ఈశ్వరమ్మాయాదవ్, అనంతుల రాజిరెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి, జగదీశ్‌యాదవ్, అత్తాపురం రామచంద్రారెడ్డి, మహేందర్‌యాదవ్, ఏ. సత్యనారాయణ, సతీష్‌చంద్ర, నగేశ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, కొలన్ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల సత్యం,నరేంద్రకుమార్, ఎస్. మహేందర్‌రెడ్డి, సురేందర్‌నాయక్, దుర్గెంపూడి సాంబిరెడ్డి, జి. మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కొలన్ శివారెడ్డికాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌లో చేరికల జోరు..

• అయోమయంలో ప్రతిపక్ష నాయకులు

ఎల్బీనగర్, అక్టోబర్ 5 : టిక్కెట్ల ఖరారులో తర్జనభర్జన పడుతున్న ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బీఆర్‌ఎస్ చెక్ పెడుతున్నది. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి టిక్కెట్టు ఖరారు కావడంతో నియోజకవర్గంలోని పదకొండు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు తోడు ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులవుతున్న పలువురు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు కూడా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారు. అంతేకాకకుండా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకుని బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నారు. చంపాపేట డివిజన్‌లో కాంగ్రెస్, బీఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం డివిజన్లలో బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా కొత్తపేట డివిజన్‌లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, శృంగేరీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. చంద్రశేఖర్ (కన్నయ్య) ముదిరాజ్‌తోపాటు మరో 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. పదకొండు డివిజన్లలో ఇప్పటికే బలంగా ఉన్న బీఆర్‌ఎస్‌లోకి పలువురు చేరుతుండటంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చినట్లయింది. దాంతో బీఆర్ఎస్ ఊపు మీద ఉండగా ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు టిక్కెట్టు కోసం అధిష్టానాల చుట్టూ చక్కర్లు కొడుతూ డీలా పడిపోతున్నాయి. తామే గెలుస్తామంటూ ఓ వైపు బీరాలు పోతున్న ప్రతిపక్షాలు ఆ స్థాయిలో తమ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపలేకపోతున్నాయి. మొత్తంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలతో నూతన జోష్ కనిపిస్తున్నది.

## కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

• కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 5 : డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లోని ఆంధ్రకేసరి నగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటించి స్థానికులను సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలపై స్థానికులతో చర్చించారు. వీలైనంత త్వరగా కాలనీలోని సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రకేసరినగర్ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలి



బీసీ కులాల సమన్వయ వేదిక సమావేశంలో పాల్గొన్న నాయకులు

వనస్థలిపురం, అక్టోబర్ 5 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ స్థానాన్ని అన్ని పార్టీలు బీసీలకు కేటాయించాలని తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షుడు బొమ్మ రఘురాం నేత అన్నారు. గురువారం బీఎన్‌రెడ్డి నగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉన్నారని అన్నారు. ప్రతి డివిజన్‌లో బీసీ ఓటర్లు అధికంగా ఉన్నారని, అన్ని పార్టీల అధిష్టానాలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిన పార్టీలకే తమ కులాల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు చామకూర రాజు, జగన్నాథం, వినోద్‌చారి తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The general public is hereby informed that Mrs. Gaddam Kavitha, D/o. Gaddam Suresh is proposing to mortgage the below mentioned property in favor of my client M/s. Yes Bank Ltd. having its office at Begumpet, Hyderabad in order to avail a loan facility. That the said mortgager has represented that, one of the original link documents pertaining to the property bearing Registered sale deed No. 6790/1988, was misplaced by the previous owner Mr. Jagarlapudi Ramesh Chandra, S/o. Mr. Jagarlapudi Venkata Suryanarayana and not available for custody of the bank and the schedule property is not subject to any encumbrances, charges (or) mortgages etc. This notice is caused calling for any claims, objections whatsoever. In the event of any such claim/objection etc. they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that the Plot No. 489, admeasuring 425.0 Sq.yards or 355.3 Sq.mtrs, in survey No. 129, 130, 131 and 132, situated at Almasguda Village, Balapur Mandal, under Badangpet Municipal Corporation Ranga Reddy District and **bounded by:-** North: Plot No. 488, South: Plot No. 490, East: 30' wide Road, West: Plot No. 472.

Sd/- **K. RAJA GOPAL REDDY**
**& Associate Advocates**
Flat No. 105, Sai Swaroop Apartments,
Lane beside to Hotel Central Park,
Hyderaguda, Hyderabad-29,
**040-23210728, 9866313940.**


## ఎమ్మెల్యే జోలికొస్తే తరిమికొడతాం

• బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్



చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డిపై సీఐ జలంధర్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న చింతల రవికుమార్, తదితరులు

వనస్థలిపురం, అక్టోబర్ 5 : ప్రజా నాయకుడైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై కబ్జాదారు, దగాకోరు, వసూల్ రాజా అయిన చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి నోరు పారేసుకుంటున్నాడని బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యేపై అనుచిత వ్యా ఖ్యలు చేస్తూ, కరపత్రాలు, పోస్టర్లతో అసత్య ప్రచారం చేస్తున్నారని గురువారం వనస్థలిపురం పీఎస్‌లో కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్‌లో అడుగడుగునా వసూళ్లకు పాల్పడుతున్న వసూల్ రాజా మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఖాళీభూమి కనబడితే కబ్జా చేస్తాడని ఆరోపించారు. వంగా మధు సోషల్ మీడియాలో పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని సీఐని కోరినట్లు తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేని బీజేపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోపోతు తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గడల రాజు నాయి, పీవీ నర్సింహారావు, మహిళా అధ్యక్షురాలు గాండ్ల లతాఆనంద్, నవీద్, శ్రీనివాస్ యాదవ్, రామ్‌రెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.

## నేపాలీ యువతి అదృశ్యం



అదృశ్యమైన సజినా సప్కోటా(ఫైల్)

ఆర్కేపురం, పహాడీషరీఫ్, అక్టోబర్ 5: పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేపాల్ యువతి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్ దేశానికి చెంది బిక్రమ్ సప్కోటా బతుకు తెరువుకోసం ఐదేండ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి తుక్కుగూడలో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నది. అయితే ఆమె పెద్ద కుమార్తె సజినా సప్కోటా(17) 10వ తరగతి వరకు చదివి అనంతరం ఇంట్లోనే ఉంటున్నది. ఈనెల 4వ తేదీ రాత్రి 11 గంటలకు యువతి ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతటా వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి బిక్రమ్ సప్కోటా పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డెయిరీ ఏర్పాటుతో రైతులకు ప్రయోజనం



మెగా డెయిరీ ప్రారంభానికి తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

ఆర్కేపురం, అక్టోబర్ 5: నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా డెయిరీతో పాడి రైతులకు ఉపయోగకరంగా ఉం టుందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తెలిపారు. గురువారం ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మెగా డెయిరీని ప్రారంభించారు. కార్యక్రమానికి అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో ఆర్కేపురం నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సబితాఇంద్రారెడ్డి చొరవతోనే డెయిరీ ఏర్పాటు సాధ్యమైందన్నారు. ఆయన వెంట న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక శేఖర్, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్, రమేశ్, ఫరీద్‌పాషా ఉన్నారు.

## 15 నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, తదితరులు

ఆర్కేపురం, అక్టోబర్ 5 : ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవీ శరన్నవరాత్రులు ఈనెల 15 నుంచి 23 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం దసరా నవరాత్రుల కరపత్రాలను ఆలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో విఠల్‌శర్మ, సాయికుమార్‌శర్మ, సువర్ణలత, అరుణ, హేమ, శ్రీపతిశర్మ, ఉదయ్ కుమార్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కృషి

• బీఆర్‌ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, అక్టోబర్ 5 : పేద ప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ పార్టీ, బీఎల్‌ఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో కృషి చేస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు చెందిన దివ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయా న్ని తెలుసుకొని డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన పది వేల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ముఖ్యంగా పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మురళీపంతులు, మహిపాల్‌రెడ్డి, భార్గవరామారావు, వెంకట్‌రావు, సిద్ధులు నాయక్, రుక్మిణి పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పాదయాత్ర..

ఉప్పల్, అక్టోబర్ 5 : నాచారం డివిజన్ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్ హనుమాన్‌నగర్ సామాజిక భవనం నిర్మాణ పనులు సత్వరం ప్రారంభించి, పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు కాలనీల్లో పర్యటించి, పాదయాత్ర చేపట్టారు. కాలనీవాసుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో సమస్యలు గుర్తించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడుతామన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. డ్రైనేజీ, నీటి లోప్రెషర్ సమస్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏఈ లింగారావు, నేతలు సాయిజెన్ శేఖర్, బుచ్చన్న, బాలమణి, కామేశ్వరి, సుజాత, లక్ష్మి, శంకర్, అంజమ్మ, సంతోష్ పాల్గొన్నారు.